## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 228 | గురువారం, మార్చి 20, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన

**ఈ 3 అంశాలే మా ఎజెండా**

**3,04,965 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి.. గత పాలన సవాళ్లకు.. మా పాలన సత్తాతోనే సమాధానం**

**విధ్వంసం నుంచి వికసిత తెలంగాణగా రాష్ట్రాన్ని మారుస్తున్నాం .. యావత్ దేశానికే తలమానికంగా నిలిచేలా సాగుతున్నాం**

**అంబేడ్కర్ నొక్కి చెప్పిన రాజ్యాంగ నైతిక విలువలనే పాటిస్తున్నాం .. అవాస్తవ ప్రచారాలు చేయడమే కొందరి పని**

**ఆ కుట్రను సమర్థంగా తిప్పికొడుతూ ముందుకు సాగుతున్నామని భట్టి వెల్లడి.. ఇది చరిత్రాత్మక ప్రజా బడ్జెట్..: సీఎం రేవంత్**

హైదరాబాద్: అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన.. తమ ప్రాథమ్యాలని, ఈ మూడు అంశాలతో కూడిన తమ పాలన నమూనా యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగుతున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల కారణంగా.. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన పర్యవసానాలను మార్చుకునేందుకు కొంత ఇబ్బంది ఎదురైందని, అయినా 'చేతి'లో ఉన్న మిగతా కాలంలో పాలనను పరుగుపెట్టిస్తామని చెప్పారు. "రాష్ట్రం పురోగమించేందుకు వేస్తున్న అడుగుల్లో మాకు ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయి. గత పాలకులు సృష్టించిన సవాళ్లన్నింటినీ సమర్థంగా ఎదుర్కొంటూ మా పాలన సత్తా చాటుతున్నాం. విధ్వంసం నుంచి వికసిత తెలంగాణగా రాష్ట్రాన్ని మారుస్తున్నాం. తెలంగాణ రైజింగ్%-%2050 ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం.." అని భట్టి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణం 200 బిలియన్ డాలర్లు అని.. పదేళ్లలో దీనిని వెయ్యి బిలియన్ డాలర్ (ట్రిలియన్ డాలర్) వ్యవస్థగా మార్చే దిశలో సాగుతున్నామని తెలిపారు. భట్టి విక్రమార్క బుధవారం 2025%-%26 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌ను రూ.3,04,965 కోట్ల అంచనాలతో అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగెత్తించే కార్యాచరణతో ముందుకొచ్చామ ని చెప్పారు. బడ్జెట్ ప్రసంగం భట్టి మాటల్లోనే.. "ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారీతనంతో సాగుతున్న మా ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెడుతోంది. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతం అయ్యాం. 'భారతదేశాన్ని ఒక రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం అమలు చేసే పటిష్టమైన ప్రజాస్వామ్య దేశంగా చూడాలనుకుంటున్నా'అని నాడు అంబేడ్కర్ పేర్కొన్నారు. రాజ్యాంగ నైతికతను పదే పదే నొక్కిచెప్పారు. ఆ నైతిక విలువలనే


మిగతా 2లో






## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్

# మధ్య కీలక ఒప్పందం

**చంద్రబాబును ప్రశంసించిన బిల్ గేట్స్**

ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన

నేడు బిల్ గేట్స్ తో కీలక సమావేశం

కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ

ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరిష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి



## పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత

**కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి అరెస్ట్**

లక్నో: పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐకు దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై కాన్పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తర్‌ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం అధికారులు అరెస్ట్ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ వర్క్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్ వికాస్ పాకిస్థాన్‌కు చెందిన ఏజెంట్‌తో కలిసి కుట్ర పన్నుతున్న ట్లు- సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. 2025 జనవరిలో ఓ మహిళా పాకిస్థాన్ ఏజెంట్‌తో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయం అయ్యిందని.. ఆమె తనను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (ఇఐఉఊర)లో ఉద్యోగం చేసే నేహాశర్మగా పరిచయం చేసుకుందని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన విషయా లను అందించాలని..దానిని డబ్బులి స్తాని ముందు ఆశ చూపింది. అనంత రం అతడికి వలపు వల విసిరింది. దీంతో అతడు


మిగతా 2లో


## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

**నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది**

**అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప**

**బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్**


2లో







## పేదలవి కాదు.. పెద్దల ఇళ్లు కూల్చండి


2లో


**హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం**

## స్మితా సభర్వాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం



హైదరాబాద్: తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్‌కు నోటీసులు జారీ చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ రంగం సిద్ధం చేస్తోంది. ఇన్నోవా వాహనం అద్దె కింద తీసుకున్న నిధులు తిరిగి యూనివర్సిటీకి చెల్లించాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొనుంది. ఒకటి రెండు రోజుల్లో ఆమెకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో సీఎంఓలో అదనపు కార్యదర్శి హోదాలో ఉన్న స్మితా సభర్వాల్ లేఖ మేరకు 2016 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు.. నెలకు రూ.63 వేల చొప్పున అద్దె రూపంలో యూనివర్సిటీ


మిగతా 2లో


# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

**పొంతన లేని కేటాయింపులతో గారడీ**

**6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం**

**కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**

హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు


మిగతా 2లో




# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన

పాటిస్తూ ప్రజాపాలన సాగిస్తున్నాం. దశాబ్దకాలం వ్యవస్థల విధ్వంసం, ఆర్థిక అరాచకత్వంతో ఛిద్రమైన తెలంగాణ పాలనా, ఆర్థిక వ్యవస్థలను గాడిలో పెడుతూ ముందుకు సాగుతున్నాం.



**స్వార్థపరుల అబద్ధపు ప్రచారం..**

నిజం కూడా ప్రతి రోజూ ప్రచారంలో ఉండాలి. లేదంటే అబద్ధమే నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నే కాదు ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తుంది. ప్రభుత్వం చేసే ప్రతి చర్యను శంకిస్తూ, నిరాధార విమర్శలు చేయడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో, సొంత పత్రికలలో అబద్ధపు వార్తలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ కుట్రను సమర్థంగా తిప్పికొడుతూ, వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుంచడం మా బాధ్యత. ప్రజలకు వాస్తవాలు చెప్పకపోతే.. ఆ స్వార్థపరులు ప్రచారం చేసే అబద్ధాలే నిజాలుగా భ్రమించే ప్రమాదం ఉంది.

**కేవలం కేటాయింపులకే పరిమితం కాదు..**

మేం బడ్జెట్‌లో ప్రస్తావించిన ప్రణాళికలు కేవలం ఆర్థిక కేటాయింపులు మాత్రమే కాదు. అవి సమాన అభివృద్ధికి, ఆర్థిక స్థిరత్వానికి, సామాజిక న్యాయానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. మా ప్రభుత్వం సామాజిక న్యాయం, అభివృద్ధి, సంక్షేమ సమ్మిళిత విధానాలతో ప్రగతివైపు అడుగులు వేసేందుకు నిర్విరామంగా కృషి చేస్తోంది. రైతులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, దినసరి కూలీలు, ఐటీ నిపుణులు.. ఇలా ప్రతి ఒక్కరినీ ఈ పథకాలు బలోపేతం చేస్తాయి. సమష్టి కృషితో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**జాతీయ సగటు కంటే మన వృద్ధి రేటు ఎక్కువ**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా వస్తున్న మార్పుల పర్యవసానాలను సమర్థంగా ఎదుర్కొంటూ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధిని సాధిస్తోంది. 2024%-%25లో తెలంగాణ జీఎస్‌డీపీ ప్రస్తుత ధరల ప్రకారం రూ.16,12,579 కోట్లు. గత సంవత్సరంతో పోలిస్తే 10.1 శాతం వృద్ధిరేటు నమోదైంది. ఇదే సమయంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 9.9 శాతంగానే ఉంది. 2024%-%25లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,79,751, వృద్ధిరేటు 9.6 శాతం అయితే.. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579, వృద్ధి రేటు 8.8 శాతం మాత్రమే. దేశ తలసరి ఆదాయంతో పోల్చితే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,74,172 (1.8 రెట్లు) మేర ఎక్కువగా ఉంది.

**రాష్ట్ర పన్నుల వాటా 50శాతానికి పెంచాలని కోరాం**

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు న్యాయమైన భాగం దక్కాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘానికి సమర్పించిన సమగ్ర నివేదికలో కోరింది. కేంద్రం విధిస్తున్న సెస్సులు, అదనపు చార్జీల వల్ల రాష్ట్రాలకు వస్తున్న ఆదాయం గణనీయంగా తగ్గుతోందని రాష్ట్రం తరపున వివరించాం. ప్రస్తుతం రాష్ట్రాలకు ఇస్తున్న 41శాతం పన్నుల వాటాను 50 శాతానికి పెంచాలని కోరాం. తెలంగాణకు 14వ ఆర్థిక సంఘం ద్వారా 2.437 శాతం నిధుల పంపిణీ జరిగితే.. 15వ ఆర్థిక సంఘం కాలంలో 2.102 శాతానికి తగ్గింది. అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు తక్కువ నిధులు కేటాయించడం అన్యాయం. దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించే విధంగా పన్నుల పంపిణీ విధానాన్ని హేతుబద్ధం చేయాలన్నది మా వాదన.

**ధరణి కష్టాలకు చెక్ పెట్టాం..**

భూమి కేవలం స్థిరాస్తి కాదు. ఒక భావోద్వేగం. భూమితో బంధం కన్నతల్లితో, సొంత ఊరితో ఉన్న అనుబంధంతో సమానం. గత ప్రభుత్వ హయాంలో ధరణి ప్రాజెక్టులో చోటు చేసుకున్న అక్రమాల వల్ల భూసంబంధిత సమస్యలు ప్రజలకు వేదన మిగిల్చాయి. ఆ సమస్యలకు చెక్ పెడుతూ మా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చింది. ఇందులో నిబంధనలు పారదర్శకంగా, సమగ్రంగా.. భూవివాదాలకు తావులేకుండా, భూ యజమానుల హక్కులు పూర్తిగా పరిరక్షించడానికి వీలుగా ఉన్నాయి.

**ఎన్నడూ లేని స్థాయిలో కులగణన**

అసమానతలను రూపుమాపే లక్ష్యంతో.. గతంలో ఎన్నడూ చేపట్టని విధంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. మొత్తం 1.12 కోట్ల కుటుంబాల వివరాలను సేకరించింది. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేందుకు, సమర్థవంతమైన పాలన కోసం ఈ సర్వే కీలక డేటా అందించింది. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల వారికి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు అందించడానికి అవకాశం ఏర్పడింది. భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, సమగ్ర ఆర్థిక పురోగతి విధానాల రూపకల్పనకు ఇది ఆధారంగా మారనుంది.

**'ఫ్యూచర్'లో ఏఐ సిటీ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీలో అంతర్భాగంగా 200 ఎకరాల్లో ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తాం. అది ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజ కంపెనీలకు కేంద్రంగా మారుతుంది. గూగుల్ కంపెనీ ఇక్కడ ఏఐ ఆధారిత యాక్సిలరేటర్ సెంటర్‌ను నెలకొల్పేందుకు సిద్ధంగా ఉంది" అని భట్టి బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

**విధ్వంసం నుంచి వికసిత తెలంగాణగా..**

"గత దశాబ్దంలో ఎదుర్కొన్న ఎన్నో సవాళ్లను అధిగమించి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో కొనసాగుతోంది. ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ.. సుసంపన్నత, సమగ్రత, స్థిరమైన అభివృద్ధితో కూడిన తెలంగాణను నిర్మిస్తాం. ప్రతి పౌరుడికి విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రతను కల్పించే స్థాయికి ఈ రాష్ట్రాన్ని తీసుకువెళ్లడమే మా లక్ష్యం."

**ఇంటి దగ్గర గుడిలో పూజలు చేసి..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆర్థిక మంత్రి హోదాలో మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బుధవారం ఉదయం తమ ఇంటి దగ్గరున్న దేవాలయంలో భట్టి విక్రమార్క దంపతులు పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి అసెంబ్లీకి వచ్చిన భట్టికి ఆర్థిక శాఖ అధికారులు, శాసనసభ అధికారులు స్వాగతం పలికారు. తోటి మంత్రులతో కలసి అల్పాహార విందు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బడ్జెట్ పుస్తకాలున్న బ్యాగ్‌ను అందచేశారు. తర్వాత మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టడం కోసం శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబుకు బడ్జెట్ ప్రతులను అందచేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌లకు కూడా బడ్జెట్ ప్రతులతో కూడిన బ్యాగును అందించారు. ఈ క్రమంలో మంత్రి మండలి భేటీ అయి బడ్జెట్‌ను ఆమోదించింది. ఈ సందర్భంగా సహచర మంత్రులంతా భట్టిని అభినందించారు. కాగా.. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఏకంగా 14వ సారి బడ్జెట్ రూపకల్పనలో పాలు పంచుకోవడం విశేషం. ఆర్థిక శాఖ కార్యదర్శిగా, ముఖ్య కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆయన బడ్జెట్ రూపకల్పనలో భాగమవుతూ వచ్చారు.

## పేదలవి కాదు.. పెద్దల ఇళ్లు కూల్చండి

హైదరాబాద్: హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

హైదరాబాద్: ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట.



## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్

హైదరాబాద్: అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీ అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి.

## స్మితా సభర్వాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం

నుంచి తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనం అద్దె పేరిట 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడాన్ని ఆడిట్ శాఖ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. స్మితా సభర్వాల్ అద్దెకు తీసుకున్న టీఎస్ 08 ఈసీ 6345 వాహనం నాన్ టాక్స్ కాదు, ఎల్లో ప్లేట్ వాహనం కాదు. ప్రైవేటు వ్యక్తిగత వాహనం పవన్‌కుమార్ పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో వెల్లడైంది. సీఎంవో స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో యూనివర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ పనితీరుపై ఇటీవల ఏజీ జరిపిన విచారణలో కొన్ని తీవ్రమైన అవకతవకలు ఉన్నట్లు వెల్లడయ్యాయి. అందులో ఈ అంశం కూడా ఉంది. ఈ విషయంపై వివరణ కోరగా... స్మితా సభర్వాల్ వాహన అద్దెపై ఆడిట్ అభ్యంతరం నిజమేనని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్దాస్ జానయ్య అన్నారు. ఏజీ ఆడిట్ ఆధారంగా అంతర్గత విచారణ, విశ్లేషణ జరిపించామని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయం పాలకవర్గం దృష్టికి తీసుకురావడం ద్వారా సమావేశంలో కూడా విస్తృతంగా చర్చించామని, ఈ విషయంపై సమగ్ర నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ పెద్దలు, న్యాయనిపుణుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వర్సిటీ వీసీ పేర్కొన్నారు.

## పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత

లూడో గేమ్ యాప్‌ను ఉపయోగించి సంస్థకు చెందిన సున్నితమైన పత్రాలు, పరికరాల వివరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన డేటా, ఉద్యోగుల సమాచారం వంటివి ఆమెకు చేరవేశాడు. లీక్ అయిన సమాచారం వల్ల భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇదే పాక్ ఏజెంట్ నేహా శర్మకు లీక్ చేస్తున్న ఫిరోజాబాద్‌లో హజ్రత్‌పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెకానిక్ రవీంద్ర కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట స్నేహం పేరుతో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఆమె అనంతరం అతడికి వలపు వల విసిరి..రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని, లేఖలను తీసుకున్నట్లు- తెలిపారు. ఇందులో గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు- వెల్లడించారు.

## బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు- చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు-. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లు-గా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా 67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్‌లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం

సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది. వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు. కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.



# చింతలపూడి ప్రభుత్వం డిగ్రీ కళాశాల

జనసముద్రం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు అనుమతితో భౌతిక శాఖ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యుల కోసం ప్రఖ్యాత వ్యోమగామి సునితా విలియమ్స్ ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ అంతరిక్షంలో తొమ్మిది నెలల తొమ్మిది నెలల మిషన్ తర్వాత భూమికి తిరిగి రావడం యొక్క శక్తివంతమైన చిత్రం మరియు వీడియో ఫుటేజీని మరియు ఇస్ లో విలియమ్స్ గడిపిన సమయంలో చిత్రీకరించిన వీడియోలను, శాస్త్రీయ పరిశోధనలు మరియు అంతరిక్షంలో ప్రయోగాలు చేస్తున్నప్పుడు ఆమె ఎదుర్కొన్న సవాళ్లను ప్రొజెక్టర్ సహాయంతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు జి జీవన్ మౌనిక మాట్లాడుతూ ఈ ప్రదర్శన, అంతరిక్ష అన్వేషణ గురించి అవగాహన వ్యాప్తి చేయడం మరియు కళాశాల విద్యార్థుల యొక్క యువ మనస్సులను ప్రేరేపించడం, తరగతి గదిలోకి అత్యాధునిక శాస్త్రీయ పురోగతులు మరియు విజయాలను తీసుకురావడానికి దోహదపడుతుందని అభివర్ణించారు . మరియు విలియమ్స్ యొక్క ప్రయాణం గురించి వివరణాత్మకంగా వివరించారు. చరిత్రలో అత్యంత నిష్ణాతులైన మహిళా వ్యోమగాములలో ఒకరిగా ఆమె పాత్రను పోషించారని కొనియాడారు .

## డ్రైనేజీ పక్కన ఉన్న పూడిక వ్యర్థాల కుప్పలను తొలగించండి





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 19

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో ఇటీవల కాలంలో డ్రైనేజీలో ఉన్న పూడిక తీసి డైనేజీలలో ఉన్న వ్యర్థాలను తొలగించారు, డ్రైనేజీ పూడికలో తీసిన మట్టి రోడ్డు పొడవునా డ్రైనేజీ పక్కన కుప్పలు కుప్పలుగా ఉన్నాయి. చింతలపూడి పాత బస్టాండు వద్ద ప్రయాణికులు నిత్యం బస్సులు ఎక్కుతూ దిగుతూ వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తూ ఉంటారు. ఈ డ్రైనేజీ కుప్పలనుండి వస్తున్న దుర్గందం వలన ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ పక్కన కుప్పలు కుప్పలుగా ఉన్నా మట్టి వ్యర్థాలను వేగిరమే తొలగించాలని ప్రయాణికులు, పాదచారులు, వాహనచోదకులు కోరుతున్నారు.




## మద్దిరేవుల సచివాలయం వద్ద
## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ మార్చ్ 19

మద్దిరేవుల గ్రామ సచివాలయం దగ్గర ఈరోజు సర్పంచ్ శ్రీమతి తుమ్మల చంద్రమ్మ ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మద్దిరేవుల ఈడిగపల్లి చుట్టు ప్రక్కల సుమారు 10 కిలోమీటర్ల దూరం పైగా మజరా బూడిదిగుంటపల్లి, కాకులవరం గ్రామాల ప్రజలు సుదూర ప్రాంతం నుండి అనేక అవసరాల రీత్యా సచివాలయం కు వస్తు%శీ%టారని ప్రస్తుతం వేసవి కాలం కావడంతో వడదెబ్బ తగిలేవకాశం ఉన్నదని మజ్జిగ, త్రాగునీరు అవసర నిమిత్తం ప్రజలు తాగాలని, వేసవి ముగిసేవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది లావణ్య నందిని విజయ్ కుమారి సెక్రటరీలు వేణు గోపాల్, శిరిబాబు, అడ్వకేట్ వంశీ కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొననున్నారు.



## మిర్చిని తగలబెట్టిన దుండగులు
## 50 క్వింటాళ్ల మిర్చి మండే దగ్నం... రూ.6 లక్షలు ఆస్తి నష్టం

జన సముద్రం న్యూస్ కారంపూడి, మార్చి 19

పల్నాడు జిల్లా కారంపూడి మండలం, లక్ష్మీపురం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి మిర్చి మండేకు నిప్పంటించారు. బాధిత రైతు వజ్రాల సురేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. లక్ష్మీపురం గ్రామంలో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని.. మిర్చి పంట వేసి రెండవ కోత పూర్తి చేసి మార్కెట్ కు తరలించేందుకు 50 క్వింటాళ్ల ఎండు మిర్చిని కల్లంలో నిల్వ చేశాడు. దీంతో అర్ధరాత్రి దుండగులు మిర్చి మండేను తగలబెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం, రాజేంద్రనగరం నుండి బతుకు తెరువు కోసం.. గత 20 సంవత్సరాల క్రితం.. సొంత గ్రామాన్ని వదిలిపెట్టి.. లక్ష్మీపురం వచ్చి .. కౌలు పొలం వేసుకుంటూ కుటుంబ జీవన సాగిస్తుంటాము. ఎప్పటి లాగానే.. మిర్చి పంట వేసుకుంటూ జీవనం సాగిస్తుండే వాళ్ళము.. ఈ ఏడాది కూడా నే.. యధావిధిగా 5 ఎకరాలు మిర్చి పంటను సాగు చేశాను.. ఇక రేపు మిర్చి అమ్మకానికి గుంటూరు తీసుకెళ్దామని సమయంలోనే.. దుండగులు మిర్చి మండేను తగలబెట్టారు. రూ. ఆరు లక్షలు వరకు అస్తి నష్టం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు పని చేసుకుంటే గడవని పరిస్థితిలో.. ఇప్పుడు ఎలా అప్పు తీర్చాలో అర్థం కాని.. పరిస్థితుల్లో ఉండిపోయామని కుటుంబ సభ్యులు తెలిపారు. మాకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఇక చావు మాకు శరణ్యం అంటూ బాధితులు తెలిపారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం చింతలపూడి మండలం లో

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి 19

వెంకటాద్రిగూడెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని కె.మీనా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయ కర్త డా. కె. ఫణి కుమార్, వరి, మొక్కజొన్న మరియు ఆయిల్ పామ్ పంటలలో వివిధ పురుగులు మరియు తెగుళ్ల గురించిన రైతుల సందేహాలను నివృత్తి చేశారు. తదుపరి శ్రీ. ఎన్. నాగేంద్ర బాబు, శాస్త్రవేత్త వరిని నేరుగా వెదజల్లే పద్ధతి సాగు విధానాన్ని వివరించి అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి కె. మీనా మాట్లాడుతు ప్రతీ రైతు కూడా రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని అలాగే ఖర్చు తగ్గించుకునే విధంగా రైతులు వ్యవసాయం చేయాలని ప్రభుత్వం అందించే పథకాలను సరైన విధంగా ఉపయోగించుకుని అధిక లాభాలు పొందాలని సూచించారు. తరువాయి రేచర్ల గ్రామంలో ఏరువాక కేంద్రం ఏలూరు వారు వేరుశనగలో కొత్త రకం టీసీజీఎస్ 1694 పై నిర్వహిస్తున్న క్షేత్ర పరిశీలన క్షేత్రాన్ని సందర్శించి రకం యొక్క గుణగణాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాద్రిగూడెం రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీ అజయ్, రేచర్ల రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీ చిన్నా, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.. కె. ఫణి కుమార్ మరియు శాస్త్రవేత్త (విస్తరణ) ఎన్. నాగేంద్ర బాబు చింతలపూడి మండలంలోని వెంకటాద్రిగూడెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి కె.మీనా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయ కర్త డా. కె. ఫణి కుమార్, వరి, మొక్కజొన్న మరియు ఆయిల్ పామ్ పంటలలో వివిధ పురుగులు మరియు తెగుళ్ల గురించిన రైతుల సందేహాలను నివృత్తి చేశారు. తదుపరి శ్రీ. ఎన్. నాగేంద్ర బాబు, శాస్త్రవేత్త వరిని నేరుగా వెదజల్లే పద్ధతి సాగు విధానాన్ని వివరించి




అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి కె. మీనా మాట్లాడుతు ప్రతీ రైతు కూడా రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని అలాగే ఖర్చు తగ్గించుకునే విధంగా రైతులు వ్యవసాయం చేయాలని ప్రభుత్వం అందించే పథకాలను సరైన విధంగా ఉపయోగించుకుని అధిక లాభాలు పొందాలని సూచించారు. తరువాయి రేచర్ల గ్రామంలో ఏరువాక కేంద్రం ఏలూరు వారు వేరుశనగలో కొత్త రకం టీసీజీఎస్ 1694 పై నిర్వహిస్తున్న క్షేత్ర పరిశీలన క్షేత్రాన్ని సందర్శించి రకం యొక్క గుణగణాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాద్రిగూడెం రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీ అజయ్, రేచర్ల రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీ చిన్నా, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో మండపల్లి సోదరులు జన్మదిన వేడుకలు

### భారీ కేక్ కటింగ్ స్వచ్ఛందంగా 200 మంది రక్తదాన ఏర్పాట్లు

లక్కిరెడ్డిపల్లి మార్చి 19 జన సముద్రం న్యూస్ ఏపీ రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు లక్కిరెడ్డిపల్లి మండల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పండగ వాతావరణం లో అంగరంగ వైభవంగా మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ ఆధ్వర్యంలో జరిగాయి. మంత్రి సోదరులు జన్మదిన వేడుకలు కు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మండిపల్లి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని రామ -లక్ష్మణులు జన్మదిన వేడుకలను భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం లక్కిరెడ్డిపల్లి స్థానిక టిడిపి కార్యాలయం నందు శ్రీ మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయచోటి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో యువత,




టిడిపి నాయకులు మండిపల్లె అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజల కొరకు ప్రజా సంక్షేమం కొరకు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కష్టపడుతున్నటువంటి మన ప్రియతమ నాయకుడు ఆరాధ్య దైవంగా భావించే రామ్ లక్ష్మణులు అయినటువంటి మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు అతని సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు ఇలాంటి జన్మదినం వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఎల్లవేళలా దేవుడినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో పాటు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం నాయకులు మాజీ ఏపీఐసీసీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, షేక్ ఆరిఫ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, జయ రాములు, రామాంజనేయులు, దేవాందర్ రెడ్డి, సిద్దక వెంకట్రామ రెడ్డి, పాపయ్య, రవిశంకర్ రాయల్, కావాలి ఆంజనేయులు, సుంకర వెంకటరమణ, కట్టమీద అంజి, ఆర్కే హేమంత్, శంకర్, డీలర్ అన్వర్,సయ్యద్ మసూద్,ముక్తార అహ్మద్, ఓబులేసు, మూగి వెంకట రమణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మణిపాల్ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు జాస్మిన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గోకవరంలో చట్టాలపై అవగాహన

### - మానవ హక్కుల, సమాచార హక్కు సంఘ ఉమ్మడి తూ.గో. జిల్లా కన్వీనర్ బత్తిన రామ కృష్ణ




గోకవరం జనసముద్రం న్యూస్ మార్చి 19 :

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలోని నేడు వివిధ చట్టాలపై అవగాహన కార్యక్రమం జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ పిలుపు మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంస్థ డైరెక్టర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమాచార హక్కు సంఘం మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి మానవ హక్కుల పౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాసు, సమాచార హక్కు సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ సుమిత్రానందన్, ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు మనవడు టంగుటూరి శ్రీరామ్, ఆంధ్ర ప్రదేశ్ సమాచార హక్కు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి ప్రశాంతి, మానవ హక్కుల ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె ఇందిరా, ఆంధ్రప్రదేశ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సలహా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణమూర్తి (ఈనాడు )తదితర ప్రముఖులు మరియు ముఖ్యంగా గోకవరం మండలంలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరు కానున్నారని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కార్యక్రమానికి హాజరై చట్టాల కోసం తెలుసుకోవాలని బత్తిన రామకృష్ణ కోరారు.



## టీడీపీ సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ చేసిన టౌన్ అధ్యక్షుడు కటికల. బాలకృష్ణ

జన సముద్రం న్యూస్ కారంపూడి, మార్చి 19.

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఐడి కార్డులను కారంపూడి టౌన్ అధ్యక్షుడు కటికల. బాలకృష్ణ నేతృత్వంలో బుధవారం వారి వీధిలో కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కటికల. బాలకృష్ణ మాట్లాడుతూ గతంలో టీడీపీ కార్యకర్తకు రెండు లక్షల ఉండే భీమా ఇప్పుడు 5 లక్షలకు వర్తిస్తుందన్నారు. సాధారణంగా మరణిస్తే.. రెండు లక్షల వరకు బీమా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. పట్టణంలో టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి తీసుకోవాల్సిందిగా కటికల. బాలకృష్ణ కోరారు.

## కస్తూరి. చంగల్ రాయులు
## 24,వర్ధంతి సందర్భంగా, అద్భుత అన్న సంతర్పణ (అన్నదానం)




ముక్క వారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చి 19ఆంధ్రప్రదేశ్ , శ్రీకాళహస్తి వాస్తవ్యులు కీర్తిశేషులు కస్తూరి చంగల్ రాయుడు 24 వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వారి కుమారుడు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణం కొత్త కోడూరు సొంత భవన నిర్మాణం నివాసులు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కడప జిల్లా బద్వేలు పట్టణం ప్రభుత్వ ఉద్యోగులు కస్తూరి. కృష్ణయ్య కస్తూరి సుజాత దంపతులు , కస్తూరి కృష్ణయ్య తన తండ్రి కోసం వారి స్వగ్రామాన్ని గుర్తుచేస్తూ శ్రీకాళహస్తి వాస్తవ్యులు కీర్తిశేషులు కస్తూరి చంగల్ రాయుడు 24వ వర్ధంతి సందర్భంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 19-3- 2025 న ఉదయం వయోవృద్ధుల ఆరోగ్యం కొరకు వారికి అనువైన రీతిలో ఉదయం సంగటి, పచ్చడి, పేరుగు, మధ్యాహ్నం ప్రత్యేకమైన అద్భుత అన్నసంతర్పణ , చిత్రానం , పాయసం,కలర్ రైస్, స్పెషల్ కూర, గోంగూర, పెరుగు పచ్చడి, తెల్ల అన్నం (వైట్ రైస్) సాంబార్, రసం,పాయసం, మొదలైనవి సాయంత్రం అల్పాహారం వృద్ధులకు అనుకూలంగా ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగులు కస్తూరి కృష్ణయ్య, కస్తూరి సుజాత దంపతులు మరియు వీరి బంధువులు అందరూ కలిసిజీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం చేరుకొని వారి చేతుల మీదగా ఎంతోమందికి అన్నసంతర్పణ జరిపి ఎంతోమంది ఆకలి తీర్చిన కీర్తిశేషులు కస్తూరి చంగల్ రాయుడు వర్ధంతి సందర్భంగావారికి ప్రత్యేక నివాళులు తెలిపి వారి తనయులు కస్తూరి కృష్ణయ్య కస్తూరి సుజాత దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఫుడ్ ఆర్గనైజింగ్ మహిళా మేనేజర్ సిద్ధమ్మ ఆధ్వర్యంలో జరిగిందని చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు



## ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం

మార్చ్ 19 జనసముద్రం న్యూస్ చింతపల్లితెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా రాష్ట్రంలోని ఎస్సి ఎస్టి ఉపకులాల వర్గీకరణ, బీసీ లకు 42%రిజర్వసన్ బిల్లుకు అసెంబ్లీ మంత్రి వర్గం ఆమోదం తెలిపినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో చింతపల్లి మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ జడ్పీటీసీ హరినాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ మండలం కోశాధికారి గుణమోని కొండల్ యాదవ్, మాజీ కోపషన్ జంగీర్, రీయాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటనర్సింహా రెడ్డి, పూరషోత్తం రెడ్డి, గోవిందు రవి, తంగేళ్ళ శివకృష్ణ, దాసరి రాజు, బండ్ల నాగయ్య కుర్మేటి కృష్ణయ్య, గార్లపాటి వెంకటయ్య నడింపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాగేష్, శ్రీను, గొడ్డటి రమేష్, జానీ, తుళ్ళ రాజు, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సునీత విలియమ్స్ కు అభినందనలు తెలిపిన మాచర్ల ఎమ్మెల్యే .

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 19.



సాంకేతిక లోపంతో 9 నెలల పాటు అంతరిక్షంలో గడిపిన ధీశాలి, భారతదేశ ముద్దుబిడ్డ, నాసా వ్యోమగామి "సునీత విలియమ్స్ "గారు సురక్షితంగా తిరిగి భూమి మీద అడుగు పెట్టిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు.

# కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో (కెజిబివి) ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి

జన సముద్రం న్యూస్ దుర్గి, మార్చి 19.



2025-2026విద్యాసంవత్సరానికి గాను మండల కేంద్రమైన దుర్గిలోని కస్తూర్బా గాంధీ బాలికావిద్యాలయం(కెజిబివి)లో న్యూ అడ్మిషన్స్ 6,11 తరగతుల్లో ప్రవేశం కోసం, 7,8,9, 10,12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుం చి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీక రిస్తున్నట్లు దుర్గి కెజిబివి ప్రి న్సి పాల్ ఆకుల ఆశాజ్యోతిబుధ వారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి22 నుంచి ఏప్రిల్11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు.అనాధలు, బడి బయటి పి ల్లలు, డ్రాపవుట్స్(బడి మానేసిన వారు) ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, బిపిఎల్ కు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణింప బడతాయని పేర్కొన్నారు. ఈ దరఖాస్తు https://apkgbv.apcfss.inసైట్ ద్వారా పొందవచ్చన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. సంబందిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో చూడవచ్చన్నారు.





# మండిపల్లి రామలక్ష్మణ ల పుట్టినరోజు వేడుకలు జరిపిన ఉపాధి కూలీలు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం మార్చి 19 లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు ఉపాధి పనికి వెళ్ళిన కూలీలు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఇరువురి పుట్టినరోజు కారణంగా ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రామలక్ష్మీ ఇద్దరికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు మాట్లాడుతూ మా రామలక్ష్మీ ఇద్దరికీ ఆయురారోగ్యా లు కలిగి ఉండి ఎంతోమంది నిరుపేదలకు ఇంకా సహాయం చేయాలని ఇంకా ఎంతో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఆశిస్తున్నామని అతను తెలియజేశాడు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, జానకి రమణయ్య కట్టమీద ఆంజనేయులు, గంటా సుదర్శన్, సోమల సుబ్బయ్య జానకి సాంబ, గంట డెలివర్ధన్, సోమల సుబ్బరాయుడు సోమల పెద్ద వెంకటరమణ, సోమల ఆంజనేయులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు




# లెదర్ పార్క్ ని సందర్శించిన పిల్లి మాణిక్యాలరావు.

జన సముద్రం న్యూస్ దుర్గి, మార్చి 19.

పల్నాడు జిల్లా దుర్గి మండలం అడిగోప్పల గ్రామం లో లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కు 2003 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రభుత్వం 34 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని , నాలుగు రోజుల నుండి ఆ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా ఎమ్మార్పీఎస్ సోదరులు అడ్డుకోని 17/03/2025 న సోమవారం నాడు కలెక్టర్ కార్యలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో అడిగోప్పల గ్రామ దళితుల పక్షాన నిలబడి ఎమ్మార్పియస్ నాయకులు ఫిర్యాదు చేసారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు స్పందించి ఆ 34 ఎకరాల సదరు భూమిని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాణిక్యారావు మాట్లాడుతూ లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కు కేటాయించిన భూమిలో ఎవరైతే అక్రమంగా మట్టిని తరలించారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక మండల తహసీల్దార్ ఫణీంద్ర కుమార్ ని ఆదేశించారు. అడిగొప్పాల లేదర్ పార్క్ కు సంబందించిన 34 ఎకరాల భూమిలో గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పదహారు ఎకరాల భూమిని జగనన్న ప్లాట్స్ కి ఇవ్వడాన్ని మండిపడ్డారు, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ఆ భూమిని చర్మకరులకి వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటికీ చాలామంది చర్మకారులు చెప్పులు , బెల్టులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారని అలాంటి వారిని ఇప్పటికే గుర్తించడం జరిగిందని వారందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ లెదర్ పార్కుని పునరుద్ధరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాసు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెరుపొగు రామయ్య , గుండాల నగేష్ , పేరుపొగు సాగర్, జనసెన నాయకులు పులి హరి , తోటకూర శ్రీనివాసరావు, రుద్రాల రవి, మరియు అడిగొప్పల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ బిఆర్ఎస్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.19) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-మాజీ మంత్రి,మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి 49వ పెళ్లి రోజు సందర్భంగా వారి నివాసం వద్ద దంపతులిద్దరికి పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మల్లారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్దే లక్ష్యంగా పనులు చేయించిన ఘనత మాజీ మంత్రి ,ప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డి ది అని,సొంత నిధులతో ఎన్నో పనులు చేశారన్నారు.ఎమ్మెల్యే కి ఎంతో సహకరిస్తూన్నా వారి సతీమణి బిఆర్ఎస్ పార్టీ ప్రజలందరిని నవ్వుతు పలకరి స్తుందన్నారు.ఎమ్మెల్యే సతీమణికి ప్రత్యేక పెండ్లి రోజు శుభాకాంక్షలు ఆ దేవుని ఆశీస్సులు ఎప్పుడు దంపతులిద్దరికి ఉండాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న మాజీ వైస్ చైర్మెన్ పలుగుల మాధవ రెడ్డి,మాజీ ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్స్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్,కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి,చందుపట్ల వెంకటరెడ్డి,బండారి ఆంజనేయులుగౌడ్,పల్లె విజయ్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ గోపాలరెడ్డి,సారా శ్రీనివాస్ గౌడ్, కృపానిది ,సీరాజ్, అన్నుబాయి, చారి,సదా తదితరులు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.





# మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు

మార్చి 19 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

మండలం పరిధిలోని గోడుకొండ్ల (మాల్ )పట్టణ కేంద్రం లో విచిత్ర సంఘటన జరిగింది. రోడ్డు ప్రమాదం లో మృతిచెందిన ఓ వానరంపై గ్రామ యువకులు మమకారాన్నిచాటారు. అచ్చం ఇంటి మనిషి చనిపోతే ఎలా అంతిమ సంస్కారాలు నిర్వహిస్తారో అదే తరహాలో యువకులు అంత్యక్రియలు జరిపించారు. ఈ యువకుల ఔదార్యం చూసి ప్రతి ఒక్కరూ నివ్వేర పోయారు. బుధవారం నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే గోడుకొండ్ల రిజర్వాయర్ వద్ద కారు అతివేగంతో వానరాన్ని డి కొట్టడంతో అక్కడికక్కడే వానరం మృతి చెందింది. ఈ క్రమంలో ఆ వానరం పై మానవత్వం ప్రదర్శించిన యువకులు మనిషి చనిపోతే ఏవిధంగా అంతిమ సంస్కరణలు చేస్తారో అదే తరహాలో వానరానికి దహన సంస్కారాలు చేపట్టారు. ముందుగా స్నానం చేయించి పాడె కట్టిఅంతిమ యాత్ర నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలదండలతో అలంకరించారు. గ్రామ శివారులో దాహన సంస్కరాలు చేశారు. అంతిమ సంస్కారాలు నిర్వహించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు.. ఈ కార్యక్రమం లో పోలె ప్రవీణ్, తమ్మడ గోని అశోక్, శ్రీశైలం, జంగయ్య, గ్రామ యువకులు పాల్గొన్నారు..

# సమాజ శాస్త్రం లో జి. హేమలత కు డాక్టరేట్

జనసముద్రం న్యూస్, మార్చి 19, అనంతపురం జిల్లా: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సమాజ శాస్త్ర సహాయాచార్యులు డాక్టర్.చాగంటి రామిరెడ్డి పర్యవేక్షణలో పి.హెచ్.డి పూర్తి చేసినందుకు గాను అనంతపురము ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లెక్చరర్ జి. హేమలత కు పి.హెచ్.డి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈమె "అనంతపురము జిల్లాలో వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు – సవాళ్లు" అనే అంశం మీద పరిశోధనలు చేశారు. వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు పెంచడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధ మహిళల కోసం ప్రత్యేకంగా మరిన్ని పథకాలు ప్రవేశ పెడితే వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తన పరిశోధన ద్వారా ఈమె తెలియజేశారు. జి.హేమలతకు పి.హెచ్.డి డాక్టరేట్ రావడం పట్ల విభాగాధిపతి మరియు డైరెక్టర్ డైరెక్టరేట్ ఆఫ్ ఎవాల్యూయేసన్స్ ఆచార్య జి.వి.రమణ గారు మరియు తోటి పరిశోధకులు, మిత్రులు అభినందనలు తెలియ జేశారు.







# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్,పరీక్ష సామాగ్రి అందచేసిన కునూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.19) జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం బండ సోమారం గ్రామంలో బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సమక్షంలో జడ్.పి.హెచ్.ఎస్ బండ సోమారం స్కూల్లో ఉన్నా పదవ తరగతి విద్యార్థులకు ఫైనల్ పరీక్ష రాయడానికి తన వంతు సహకారంగా పరీక్ష రాయడానికి కావాల్సిన ప్యాడ్స్, పరీక్షా సామాగ్రి అందచేసిన కునూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్.ఈ సందర్భంగా పాశం మహేష్ మాట్లాడుతూ పరీక్షకు సిద్ధం అయిన విద్యార్థి,విద్యార్థులకు పలు సలహాలు,సూచన్లు ఇవడం జరిగింది.విద్యార్థిలకు పరీక్షలు రాయడానికి కావాల్సిన వస్తు సామాగ్రి అందజేసినందుకు ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్కి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని ,విద్యార్దులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# నిద్రిస్తున్న వ్యక్తిపై హత్యాయత్నం..గంధం బోస్ మృతి

జీలుగుమిల్లి మార్చి నెల 17 జనసముద్రం న్యూస్:



ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న వ్యక్తిపై మంగళవారం తెల్లవారు జామున గుర్తు తెలియని దుండగులు హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం లో చోటుచేసుకున్న సంఘటనలో గంధం బోస్ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు..గ్రామానికి చెందిన గంధం బోసు రెండేళ్ల కిందట ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఆ ఉద్యోగం మానేసి సాధారణ జీవితం గుడుపుతున్నారు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చిన అతడు.. ఆరు బయట మంచంపై నిద్రిం చాడు. తెల్లవారుజామున కుటుంబ సభ్యులు చూసే సరికి తలపై తీవ్ర గాయంతో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. తొలుత బోసును అశ్వారావుపేట ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అనంతరం అతను మృతి చెందినట్లు తెలిపారు. జీలుగుమిల్లి, పోలవరం సీఐలు వెంకటేశ్వరరావు, బాలసురేశ్ బాబు, ఎస్సైలు నవీన్ కుమార్, చంద్రశేఖర్ లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.



# గందోత్సవానికి విరాళం ఇచ్చిన వద్త్య రమేష్ నాయక్

జనసముద్రంన్యూస్ ,మార్చి 19: డిండి :- నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల గల హజ్రత్ ఖాజా సయ్యద్ యూసుఫోద్దిన్ దర్గాలో 76వ ఉర్సు,గ్రంధోత్సవం కార్యక్రమాలు రెండు రోజులపాటు జరగనున్నాయి.ఈ సందర్భంగా దర్గాలో గురువారం నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం దర్గా కమిటి సభ్యులకు 20,000 రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పీర్ మొహమ్మద్,డిండి పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్,గుర్రం సురేష్,ఎండి జహంగీర్,ఎండిబాసీద్,కరీం, అవేజ్ మరియు దర్గా కమిటీ సభ్యులు చాంద్ పాషా,బల్మూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.







# బస్సు ఫుల్ గా నడుస్తున్న మహిళలకు ఉచిత బస్ ప్రయాణపథకం.

జనసముద్రం న్యూస్ మార్చి 19 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తోంది. పథకాలలో అత్యంత ప్రాధాన్యమైన మహిళలకు ఉచిత బస్ పథకంతో ప్రతిఏటా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు మహిళల కోసం ఖర్చు చేస్తోంది.పల్లె వెలుగు, సూపర్ ఎక్స్ప్రెస్ బస్సులలో అమలు చేస్తున్న ఈ ఉచిత బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలు తమ ఆధార్ కార్డులు చూపించి ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.బుధవారం దివ్య క్షేత్రం భద్రాచలం వస్తున్న బస్సులో సుమారు 75 మంది ప్రయాణికులు ఉండగా వాళ్లలో 50 మందికి పైగా మహిళ ప్రయాణికులే, ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళా ప్రయాణికులు రేవంత్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారు.ఇది ఇలా ఉండగా ఉచిత బస్సు ప్రయాణం వల్ల తమ గిరాకీలకు పెద్ద ఎత్తున నష్టం కల్పిస్తోందని ఈ కారణంగా మాఆదాయాలు తగ్గి కుటుంబ పోషణ కష్టమవుతోందనిఆటో కార్మికులు ఆవేదన చెందుతున్నారు. సరైన కిరాయిలు లేక రైల్వే స్టేషన్ల వద్ద, బస్టాండ్ల వద్ద కిరాయిల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని, ఈ ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణ లో ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్న ఆటో కార్మికులకు నెలవారి రెండు(2) వేల రూపాయల చొప్పున పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆటో కార్మికులు విజ్ఞప్తి చేశారు

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

**ఆదర్శంగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య**



జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 19:
తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకని ఎర్రోళ్ల చైతన్య అన్నారు. ఈ బిల్లు ఆమోదం చేయించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు మీడియాతోఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల గొప్పదని కొనియాడారు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంలో కీలకంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,ఇతర మంత్రులు అన్ని రాజకీయ పార్టీలు మరియు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర చాలా గొప్పదని మా దళిత జాతిలో దేవుడిలాగా నిలిచారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లుగా దళితులు పోరాటం చేశారని ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశారని. కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటంలో వ్యవహరించాలని గుర్తు చేశారు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య హర్షం వ్యక్తం చేశారు ఈ చారిత్నాత్మకం బిల్లు లో దళితులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో హామీ ఇచ్చారని తెలిపారు మాత్రమే కాక దళితుల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు

# అసత్య వార్త కథనం వ్రాసిన నమస్తే తెలంగాణ పత్రిక రిపోర్టర్ శిలారపు కిషన్ పై

**అబద్ధపు ఆరోపణలు చేసిన ఆటో డ్రైవర్లు కొడపత్రి శ్రీనివాస్ అర్కుటి రమేష్ పై బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బొబ్బిలి సత్యనారాయణ**

జనసముద్రం న్యూస్ : మార్చి 19 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) మోటర్ వాహనాల చట్టం నియమ నిబంధనలు పాటించకపోవడం అందుకు విరుద్ధంగా ఆటో మధ్యలో చెక్క పట్టి పెట్టి డ్రైవర్ సీట్ కు ఇరువైపులా సీట్లు ఏర్పాటు చేసి పరిమితికి మించి 22 మంది స్కూల్ పిల్లలను మరియు 12 నుంచి 15 మంది ప్రయాణికులను రవాణా చేస్తున్న పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొడపత్రి శ్రీనివాస్ ఇతని ఆటో నెం:టియస్ 22 టి 0545 పై తగు చట్టపరమైన చర్యల గురించి రాఘవపూర్ కు చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ అను అతను ప్రెస్ రిపోర్టర్ అని కాకుండా స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ గా ప్రజా ప్రయోజనార్థం స్కూల్ పిల్లలు అంతే కాకుండ ప్రయాణికులు సురక్షిత ప్రయాణం , భద్రత ఉద్దేశ్యంగా పరిమితికి మించి రవాణా చేస్తున్నాడని తేదీ: 25/11/2024 రోజున కొడపత్రి శ్రీనివాస్ పై ఆటో పై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అట్టి ఫిర్యాదు



Telangana State Police Department

Reception Centre Acknowledgement

Police Station : Basanthnagar
District : Ramagundam
Acknowledgment Number : RM/BSNR_RMGD/190325/00189
Date & Time of Submission : 19-03-2025 10:30
Applicant Name : satyanarayana bobbili
Service Name : Petition
Applicant Contact No : 9493874241
Sub Service : Crime Petition
Issue Authority
Name : NALLALA YESHWANI
Rank : PC
Mobile Number
Office Number

జిల్లా రవాణాధికారి కార్యాలయం పెద్దపల్లి కి ప్రజావాణి నుండి చర్యల కై బదిలీ కావడంతో స్పందించిన పెద్దపల్లి జిల్లా రవాణాధికారి కార్యాలయం అధికారులు ఆటో పై ప్రత్యేక దృష్టి పెట్టి కొడపత్రి శ్రీనివాస్ ఆటోను సీజ్ చేసి 12150/- (12 వేల ఒక వంద యాభై రూపాయలు) అపరాధ రుసుము వసూలు చేశారు. ఆటో సీజ్ , అపరాధ రుసుము రూ.12150 కారణంగా అబద్ధపు ఆరోపణలు చేసిన కొడపత్రి శ్రీనివాస్అట్టి సంఘటనను విషయాన్ని మనసులో పెట్టుకొని కొడపత్రి శ్రీనివాస్ తనపై కక్షతో ఎలాంటి సాక్షాధారాలు లేకుండా తేదీ : 12 /12/2024 రోజున రాఘవపూర్ లో ఆటో డ్రైవర్ల బంద్ ను నిర్వహించి ఆటో డ్రైవర్ లను డబ్బులు అడిగాడని అబద్ధాలు మాట్లాడారని అంతే కాకుండా మరో ఆటో డ్రైవర్ అర్కుటి రమేష్ ద్వారా కూడా డబ్బులు అడిగాడని మాట్లాడించారు. నిజా నిజాలు తెలుసుకోకుండా నమస్తే తెలంగాణ దిన పత్రికలో బొబ్బిలి సత్యనారాయణ ఒక్కో ఆటోకు వెయ్యి (1000) రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడని రాఘవపూర్ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ శిలారపు కిషన్ అను వ్యక్తి తనపై అసత్య వార్త కథనం , హింసను ప్రేరేపించే విధంగా వార్తను రాశాడని తేదీ : 13 /12/2024 రోజున ఈ వార్త పత్రికలో రావడం కారణంగా సమాజంలో తనకంటూ ఉన్న పరువు , ప్రతిష్ట , గుర్తింపు స.హ.చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ , (ప్రెస్ రిపోర్టర్) అయినా తనకు భంగం వాటిల్లిందని కాబట్టి 1.నమస్తే తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ కిషన్ పై 2. ఆటో డ్రైవర్ కొడపత్రి శ్రీనివాస్ పై , 3. ఆటో డ్రైవర్ అర్కుటి రమేష్ పై తగు చట్టపరమైన చర్యలు చేపట్టాలని బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 19 మార్చి 2025 బుధవారం రోజున బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కి ఫిర్యాదు దరఖాస్తు చేశానని ఒక ప్రకటనలో తెలిపారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించినందున జన్నారంలోలిబీసీ సంఘాల చే కృతజ్ఞత సంబరాలు

జనసముద్రం ప్రతినిధి జన్నారం మండలం మార్చి 19 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి న వివిధ బిసి సంఘాల నాయకులు అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత దశాబ్దాల కాలంగా విద్య ఉద్యోగాల్లో చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో బీసీ సంఘాలు చేస్తున్న పోరాటాలు ఫలించి మొన్న 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన నందున జన్నారం బీ సి సంఘం తరపున రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లు ఆమోదించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రివర్గ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఎమ్మెల్యేలకు ఇతర బిజెపి, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఏం ఐ ఎం, సిపిఐ పార్టీల శాసనసభ్యులకు నాయకులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు రేవంత్ రెడ్డి బీసీ ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తూ రిజర్వేషన్లు సాధించటానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కూడా లేఖ రాసి బిసి బిల్లు గురించి మిమ్ములను కలిసి వినతి పత్రం అందజేయడానికి మాకు అవకాశం కల్పించవలసిందిగా కోరుతూ లేఖ రాసినందుకు రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. నేడు జన్నారం మండలంలోని బస్టాండ్ సమీపంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం



కరీంనగర్ జోన్ కన్వీనర్ కె ఏ నర్సింలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ బూసనవేణి గంగాధర్ గౌడ్ జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ జన్నారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్ ముదిరాజ్ సంఘం జన్నారం మండల ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం దొనోజు శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా బీసీ సంఘం కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ నాయి బ్రాహ్మణ సంఘం జన్నారం మండల మాజీ అధ్యక్ష కార్యదర్శులు కస్తులాపురి నాగేందర్ గొల్లపల్లి రమణ దర్జీ మేరు సంఘం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ సంతోష్ టూ వీలర్స్ మోటార్ సైకిల్ మెకానిక్స్ సంఘం అధ్యక్షుడు బాలిన మధు బావండ్లపెల్లి శ్రీనివాస్ జక్కుల సత్తయ్య యాదవ్ మ్యాకల కిరణ్ .తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండలంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సీనియర్ అసిస్టెంట్, ఫార్మాసిస్టుకు శోకాజులుబీ జిల్లా కలెక్టర్ హనుమంతరావు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రోజు వలిగొండ మండలం లో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటు లో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మానస సీనియర్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. జగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.జగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బంది ని ఆదేశించారు. ఆసుపత్రి కి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా ఒక్క డెలివరీలు మాత్రమే చేశారని ప్రసవాల సంఖ్య



పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కారులో తరలిస్తున్న కలప స్వాధీనం

జనసముద్రం వెంకటాపురం మార్చి 19: అక్రమంగా తరలిస్తున్న కలపను అటవీ అధికారులు పట్టుకున్న ఘటన వెంకటాపురంలో జరిగింది. ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ సబ్ డివిజన్ వెంకటాపురం రేంజి పరిధి లోని ఆలుబాక వద్ద ఫారెస్ట్ అధికారులకు మంగళవారం రాత్రి వాహనంలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలప వాహనం తో సహా ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్. వంశీకృష్ణ కథనం ప్రకారం... ఆలు బాక సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్, బీట్ ఆఫీసర్ అరుణకుమార్ బేస్ క్యాంపు సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు ఆలుబాక వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా టేకు కలప దుంగలు ఉన్నాయి. కలప వాహనాన్ని స్వాధీనం చేసుకొని వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. అయితే కలప విలువ, కేసు నివేదికను ఎఫ్ డి ఓ కు పంపనున్నట్లు తెలిపారు. కలప విలువ వివరాలను, కొలతలు వేసిన అనంతరం తెలుపుతామని వంశీకృష్ణ మీడియాకు తెలిపారు. అక్రమ కలప రవాణ సమాచారాన్ని ఫారెస్ట్




అధికారులకు తెలియపరచాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.



# తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మూడవ మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మార్చి 19
తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు టి జైపాల్ సింగ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వంతో పాలకవర్గాలతో ఆ పాలన వర్గాలకు ప్రతినిత్యం వహించే అధికార రాజకీయ వ్యవస్థలతో దానికి విన్ను దన్నుగా నిలుస్తున్న సామ్రాజ్యవాదం పాసి జాలతో మునుపట్టి కంటే మరింత చైతన్యాలతో త్యాగాలకు సిద్ధమై ఐక్యంగా పోరాటం చేయాలని ఈ లక్ష్యంతో విధానాలతో ఏక భావించే అన్ని ప్రజాస్వాంక శక్తులతో కలిసి పోరాటానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ ముందుకు తీసుకు కృషి చేస్తుంది అందుకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మూడవ తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా మహాసభలు ఈనెల 23న మంచిర్యాల చార్వక ట్రస్ట్ నీలకంఠేశ్వర గ్రౌండ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు కార్మికులు కర్షకులు అన్ని రంగాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాడి చంద్రయ్య. ప్రజా కళా మండలి జిల్లా అధ్యక్షులు. ఏ సమ్మయ్య. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సహాయ కార్యదర్శి పోషన్న. సాదిక్ వినోద్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 19
బీసీ రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తూ యువ వికాసం పథకాలు అసెంబ్లీ లొ ప్రవేశ పెట్టినందుకు హర్షిస్తూ ఉట్నూర్ మండలం లక్కారం లొ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్ర పటాలకు ఆంజనేయ స్వామి భక్తులు బుధవారం రోజున పాలాభిషేకం చేశారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీ లొ బీసీ లకు 42 శాతం రిసర్వేషన్ ఎస్సీ వర్గీకరణ ను చట్టబద్దత కల్పిస్తూయువకులకు రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందుకు హర్షిస్తూ ఉట్నూర్ మండలంలోని లక్కారం లో ఆంజనేయ స్వాములు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .రాష్ట్రము. లొ బీసీ లకు రిజర్వేషన్ కల్పించిన ఘనత రేవంత్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు.అనతికాలం లోనే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి అభినంద నీయం అని అన్నారు..ఈ కార్యక్రమం లొ బీసీ సంఘం నేత గొల్ల పెల్లి శ్రీనివాస్ దళిత నాయకులు పాల్గొన్నారు.

# బిసి, ఎస్సీ, యువత దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పథకాలను ఆమోదించ డంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్న భద్రాచలం, పినపాక, ఇల్లందు శాసనసభ్యులు




జన సముద్రం న్యూస్ మార్చి 19 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.
దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత, యువతకు స్వయం ఉపాధి కల్పించే రాజీవ్ యువ వికాసం ఈ మూడు పథకాలను ఒకే రోజున ఆమోదించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం. వెంకట్రావు పినపక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు శ్రీ, కోరం కనకయ్య తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం లభిస్తుందని వారు తెలియజేశారు. బీసీలు, ఎస్సీలు, యువత ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని వారు పేర్కొన్నారు.



# గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని సందర్శించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జన సముద్రం న్యూస్ జైపూర్ మార్చి 19: జైపూర్ మండలంలోని గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు, జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, జైపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులపై, మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రభుత్వ నిధుల ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీం (2020) ప్రజలకు అవగాహన కల్పించాలని,గ్రామాల వారిగా 100% ఇంటి పనులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు, సమీక్ష సమావేశంలో ఎంపీడీవో జి సత్యనారాయణ గౌడ్, తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, ఉపాధి హామీ ఎపిఓ బాలయ్య పాల్గొన్నారు

# తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

జన సముద్రం న్యూస్ జైపూర్ మార్చి 19: జైపూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్రణాళిక2025-2026 తయారు చేయాలని, ప్రజలు ఆర్టిఐ లో అడిగిన సమాచారాన్ని నిర్దేశించిన గడువులోగా అందించాలని, ఇంటి పన్నులను 100% పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను రూపొందించాలని, జైపూర్ మండలంలో గల డిమాండ్ లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ ఫీజును వసూలు చేయాలని, గ్రామాల్లో త్రాగునీరు సరఫరా చేయాలని, త్రాగు నీరు రిజిస్టర్ ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి క్లోరినేషన్ చేపట్టాలని క్లోరినేషన్ చేసిన తేదీలను రికార్డులో నమోదు చేయాలని, గ్రామాల్లో ఉన్న బోరు మోటారు మరమ్మత్తులు, గ్రామపంచాయతీలు చేపట్టవాని, వాటి నిర్వహణ ప్రజలు చూసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, ఎండాకాలం దృష్ట్యా గ్రామ పంచాయతీలలో ప్రధాన వీధులు బస్సు షెల్టర్ల వద్ద చలివేంద్రాలో ఏర్పాటు చేయాలని, ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది కావున అన్ని రకాల రిజిస్టర్లు అప్డేట్ చేసి ప్రభుత్వం నిర్వహించే ఆడిట్ సిద్ధంగా ఉండాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు, సమావేశంలో పాల్గొన్న సి జి జి శ్రావణ్



కుమార్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు ప్రణాళిక తయారీ గ్రామపంచాయతీలో గల మౌలిక వసతులు సౌకర్యాలు పంటల విస్తీర్ణం ఉద్యోగులు నిరుద్యోగులు వంటి ఖచ్చితమైన సమాచారాన్ని తయారు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిమెంట్ రోడ్లు, ప్రహరీ గోడలు, చెక్ డ్యామ్ లా నిర్మాణంలో పురోగతి సాధించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ అనుమాల విద్యాసాగర్, జైపూర్ మండలం పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం

**విద్యారంగానికి కేటాయించిన 23108 కోట్లలో ఎంప్లాయిస్ జీతాలకే 22 వేల కోట్లు పోతాయి**

**అణిచివేత ఎక్కువైతే తుపాకులు పట్టే రోజులు వస్తాయి**

**విద్యారంగాన్ని అనిచివేస్తే ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో మిలిటెంట్ ఉద్యమాలు ఉంటాయి**

**-పల్లగొర్ల మోదీరాందేవ్**





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.19)జనసముద్రం న్యూస్ భువనగిరి:-బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని వేలాదిమంది విద్యార్థులతో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి ప్రిన్స్ చౌరస్తా వద్దకి ర్యాలీగా వచ్చి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు.బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 5.5 శాతం అంటే 23108 నిధులు కేటాయించడం అన్యాయం.రాజ్యాంగంలోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలంటే కేవలం 5.5 శాతం నిధులు కేటాయించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఊసే లేదు.ప్రభుత్వానికి స్కైవర్లు ఫ్లై ఓవర్లు నిర్మించడానికి డబ్బులు ఉంటాయి.కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవంటారా ఈ ప్రభుత్వాలు చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి గిట్ల కేటాయించలేదు.అయినా అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారు.బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిధులు కేటాయించలేదు.మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అని చెప్పి దాన్ని గోవింద కొట్టారు. యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి నీరుగాయించారు.కొత్త యూనివర్సిటీల మాటే లేదు. విద్యను వ్యాపారం చేయొద్దని భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులతో చెలగాటలాడుతున్నారు.ఈ ప్రభుత్వ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించాలి.బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 15 నుండి 20% నిధులు కేటాయించాలి.పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని అన్నారు. లేనిఎడల ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాలు చేస్తాం.కాంగ్రెస్ ఎమ్మెల్యే,ఎంపీ,మంత్రులను గెలవుట్ చేస్తామనిహెచ్చరించారు. ఈ సమావేశం లో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్,మధు, ఎండి నిహాల్,సిద్ధార్థ, వాసు,మణికంఠ,రమాదేవి,మల్లేశ్వరి,ఉదయ్ శ్రీ,విగ్నేశ్వరి ,మనీషా పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి శ్రీ సీతారాముల కళ్యాణం,
# పట్టాభిషేకం ఉత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నాము.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రకటన.**

జన సముద్రం న్యూస్ మార్చి 19 బ్యూరో చీప్ టెంపుల్ టౌన్ భద్రాచలంవచ్చే నెల 6,7 తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం మరియు పట్టాభిషేకం వేడుకను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్లు, త్రాగునీరుతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు స్వామివారి కళ్యాణానికి మరియు పట్టాభిషేకం మహోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.బుధవారం నాడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణం ఏర్పాట్ల కొరకు మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని కల్యాణ మండపంలోని భక్తులకు మరియు కళ్యాణం మండపం బయట ఉండే భక్తులకు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రత్యేకంగా పాలి హౌజ్ లు ఏర్పాట్లు చేస్తున్నామని అలాగే గోదావరి కరకట్ట పక్కన తక్కువ ఖర్చుతో భక్తులు బస చేయడానికి క్యాంప్ సైడ్ హౌస్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రస్తుతం దేవస్థానానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి అయిపోయాయని, కళ్యాణ మండపంలో జరగవలసిన ఏర్పాట్లను ప్రత్యేకంగా అధికారులను నియమించడం జరిగిందని, అధికారులు వారికి అప్పగించిన పనుల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు భద్రాచలం రాగానే వారికి కళ్యాణమండపానికి నేరుగా వెళ్లడానికి ముఖ్యమైన ప్రదేశాలలో భక్తులకు తెలిసే విధంగా ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్ లు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులందరికీ స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు అందరికీ అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎండాకాలం నడుస్తున్నందున భక్తులు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ



మండపానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అందుకు భక్తులు కూడా అధికారులకు సహకరించి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి తిరిగి తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు.అనంతరం భక్తుల కొరకు పెర్మనెంట్ గా, తాత్కాలికంగా నిర్మాణం చేపడుతున్న టాయిలెట్లు, వాష్ రూమ్ లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ శాఖ డి ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం డి ఈ రవీందర్,తాసిల్దార్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు బడ్జెట్ కేటాయించి వేతనాలు పెంచాలి

**-దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు**





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.19)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో ఆశ వర్కర్లకు బడ్జెట్ కేటాయించి ఆశ వర్కర్లకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.బుధవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లకు బడ్జెట్లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ఏవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని,అనేక సంవత్సరాలుగా పట్టణాల్లో గ్రామాల్లో వయో వృద్ధులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నారని, దీంతోపాటు ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటినీ ప్రజల్లోకి తీసుకుపోయే విషయంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని,ప్రభుత్వాలు పారితోషకం పేరుతో ఆశ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని,కనీస వేతనం నిర్ణయించాలని అర్హులైన వారిని ఏ ఎన్ ఎం గా ప్రమోషన్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్జిల్లా కార్యదర్శి లలిత,నాయకులు ఐలమ్మ,జానకి,సంతోష,అనిత,పుష్పపాల్గొన్నారు.





# పదవ తరగతి విద్యార్థులకుపరీక్ష ప్యాడ్స్ అందజేత.

జన సముద్రం న్యూస్ భీమారం మార్చి 19: భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు భీమారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది మేకల శ్రీకాంత్, ఎస్కే నిహాల్ బుధవారం రోజున, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్, భీమారం ఎస్సై కే శ్వేత చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్ అందించారు, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు నేపథ్యంలో భీమారం పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, నిహాల్ ముందుకు వచ్చి ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్ అందివడం చాలా సంతోషంగా ఉందన్నారు, భీమారం ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు, పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్ అందించిన పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, నిహాల్, ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ వెంకన్న, ఉపాధ్యాయులు తిరుపతి సన్మానించారు

# ప్రభుత్వ ఉద్యోగిపై దాడి సరైంది కాదు



కొడంగల్ మండల్ మార్చి 19 జన సముద్రం న్యూస్.

ఖండించిన (టీ.ఎంహెచ్పిఎస్.) మండల ముస్లిం మైనార్టీ..మొన్న నిర్మల్ జిల్లాలోని భైంసాలో తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అబ్దుల్ హకిల్ అనే ప్రభుత్వ ఉద్యోగిపైన కొందరు దుండగులు హకిల్ పై దాడి చేయడం సరైంది కాదని కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి దాడి చేసిన దుండగులను శిక్షించాలని ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ హక్కుల పోరాట సమితి దౌల్తాబాద్ మండల కన్వీనర్ ఎస్.డీ.అయూబ్,బుధవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తు అధికారులు ఇచ్చిన దస్తావేజులను తీసుకెళుతున్న క్రమంలో దుండగులు జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ హకిల్ ను వెంబడించి దాడి చేయడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. దాడికి పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు డాక్టర్ రఫిక్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు

**- రూ. లక్షా 29,438 ఆదాయం.**

జనసముద్రం వెంకటాపురం మార్చి 19: ములుగు జిల్లా మండల కేంద్రమైన వెంకటాపురంలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని భక్తులు హుండీలలో వేసిన కానుకలను బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, అర్చక సిబ్బంది లెక్కించారు. ప్రతి ఏడాది జరిగే శ్రీ స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవాలు ఈనెల 11వ తేదీన అధ్యయనోత్సవంతో ప్రారంభమై, 18వ తేదీ చక్రతీర్థం నాగబలి తో ముగిశాయి. స్వామివారి హుండీ ఆదాయం రూ. లక్షా 29 వేల 438 లుగా సమకూరినట్లు దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ మీడియాకు తెలిపారు. హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పదవ తరగతి విద్యార్థులకు
# ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 19

ఉట్నూరు మండలంలోని శ్యామ్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులులను ఎస్సీ ఎస్టీ యాక్ట్ విలేజ్ మానిటీరింగ్ కమిటీ సభ్యులు కాటం రమేష్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువు చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరును తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చవాన్ భారత్. పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ సింగ్ మాజీ ఎంపీటీసీ బాలాజీ. మాజీ సర్పంచ్ జాదవ్ జగదీష్ . అంగన్వాడి టీచర్ కాటం సంగీత. సామాజిక కార్యకర్త కాటం రవీందర్. పాండురంగ్. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త ల కుటుంబానికి అండగా ఉంటాం
## సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ,మార్చ్,20(జనసముద్రం న్యూస్)
ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు వెల్దండ, మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త,బాదేపల్లి అరుణ్ ముదిరాజ్, తండ్రి బాదేపల్లి నిరంజన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ బుధవారం కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి వెళ్లి పరమార్శించి బాధితుడు బాధపెల్లి నిరంజన్ కు 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అదేవిధంగా గ్రామానికి చెందిన మారేపల్లి అలివేల అనారోగ్యంతో ఉండడంతో వైద్య ఖర్చులకు గాను 5000 రూపాయలను అందజేశారు
సందర్భంగా మట్ట వెంకటయ్య గౌడ్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పేద ప్రజలకు అన్ని విధాలకు అండగా ఉంటానని బాధితులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి,ఎండీ రషీద్,గుద్దటి కిష్టాలు, పుట్ట యాదయ్య, మారేపల్లి శ్రీను, బాధేపెల్లి రామకృష్ణ,తుంగ మల్లేష్, బసవని వెంకటయ్య, అన్యపు రామస్వామి, బసన్నమౌని చంద్రయ్య, రేవెల్లి దర్గయ్య, భరత్, పుట్ట శివ తో పాటు తదితరులు ఉన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి



(జనసముద్రం న్యూస్)కూకట్పల్లి మార్చి 20
కూకట్పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ (118) చెందిన జి .రామకృష్ణ కి 60,000/- రూపాయల చెక్కు మంజూరైనవి .కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తూ చేసుకోగ 60,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను శ్రీ బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణా రాజ్ పుత్ ,మోయిజుద్దీన్ ,సతీష్ గౌడ్, కుక్కల రమేష్, మల్లికార్జున యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, రమేష్ ,సునీల్ యాదవ్, భరతమా తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు స్వాముల రామిరెడ్డి ఆధ్వర్యంలో
## కొణిదల సంతోష్ న్యాయవాదిగా బార్ అసోసియేషన్ సభ్యుడిగా చేరిక



జనసముద్రం న్యూస్ హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ సీనియర్ న్యాయవాదుల నుండి వృత్తిపరమైన మెలకువలు నేర్చుకుని కక్షిదారులకు ఉత్తమ సేవలు అందిస్తూ ఉత్తమ న్యాయవాదిగా రాణించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి ఆకాంక్షించారు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన కొణిదల సంతోష్ న్యాయవాదిగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ లో సభ్యుడిగా చేరిన సందర్భంగా ఆయన స్వాగతం పలికి మాట్లాడారు. న్యాయవాద వృత్తి కత్తి మీద సాములాంటిదని వృత్తిలో రాణించాలంటే నిరంతరం చట్టాలను అధ్యయనం చేస్తూ ఉండాలని ఆయన తెలిపారు. ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను ఎప్పటికప్పుడు చదువుతూ న్యాయవిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నూతన న్యాయవాదికి స్వీట్లు తినిపించి బార్ అసోసియేషన్ సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, కమతం నాగార్జున, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, ఏజీపీ సురేష్ కుమార్, గొట్టే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వితరణ.



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, బుధవారం, మార్చి 19:
మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న చిరునోముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోపించాలని అన్నారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మాగి ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ కార్యదర్శి ప్రశాంతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు ఏవిఆర్ ఆచార్యులు, ఎం తిరుపతరావు, విష్ణువర్ధన్, మరియు యశ్వంత్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తంగళ్ళపల్లి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.19)
జనసముద్రం న్యూస్ భువనగిరి:
దేశచరిత్రలోనే మొదటిసారిగా బిసి లకు 42 శాతం,ఎస్సిలకు 18 శాతం,ఎస్టిలకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతూ,విద్య,ఉపాధి,ఆర్థిక రాజకీయా రంగాలలో రిజర్వేషన్ లను పెంచుతూ శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ కి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి,ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్యకి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు

## గ్రూప్ 1 పరీక్ష ల పునః మూల్యాంకనం జరగాలి : టీ ఎస్ ఎస్ ఓ జిల్లా ప్రెసిడెంట్ జాడి వెంకటేష్ నేత
## గ్రూప్ 1 తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం - జంగ్ దేవ్ పటేల్ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 19
బుధవారం రోజున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉట్నూర్ కేంద్రంలోని కొమురం భీమ్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా టీజీపీఎస్సి అక్రమాలకు కేంద్రం గా మారింది అని,గ్రూప్ 1 పోస్ట్ లను టీజీపీఎస్సి అమ్ముకున్నదిఅనివిద్యార్థి నాయకులు ఆరోపించారు, నిజాయితీగా ఉద్యోగ నియామకాలు జరిపిన చరిత్ర టీజీపీఎస్సి కి లేదని,
గ్రూప్ 1 అక్రమాలు జరిగాయని, రివాల్యుయేషన్ జరపాలని, అర్హతలేని డిగ్రీ కాలేజీ లెక్చరర్ లతో గ్రూప్ 1 పై అవగాహన లేని వారితో మూల్యాంకనం చేయించారని,టాప్ 500 ర్యాంక్స్ సాధించిన వారి ఓ ఎం ఆర్ షీట్,జవాబు పత్రాల నమూనా బహిర్గతం చేయాలనీ లితెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత డిమాండ్ చేసారు
జవాబుదారి తనం, పారదర్శకాలకు తిలోదకాలు పెడుతున్న టీజీపీఎస్సి గ్రూప్ 1 అభ్యర్థులకున్న అనుమానాలను నివృత్తి చేయాలి అని జంగ్ దేవ్ పటేల్ అన్నారు,
గ్రూప్ 1 లో ర్యాంకులు సాధించిన వారు గ్రూప్ 2,3ఫలితాలలోఎందుకువెనకపడ్డారో చెప్పాలన్నారు, గతం ప్రభుత్వం లో 2 కోట్లకు గ్రూప్ 1 స్టేట్ ర్యాంకు ను వేలం వేశారని, ఎస్ సి, ఎస్టి, బీసీ లకు అన్యాయం చేస్తూ కోటి రూపాయలకు గ్రూప్ 1 పోస్టు అమ్ముకున్నారని ఆదివాసీ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షులు జంగదేవ్ పటేల్ ధ్వజమేత్తారు
గ్రూప్ 2,గ్రూప్ 3 ఫలితాలలో జీ ఆర్ ఎస్ ఎస్ విడుదల చేసి గ్రూప్ 1 లో జి ఆర్ ఎల్ ఎందుకు దాచారో టీజీపీఎస్సి చైర్మన్ బుర్ర వెంకటేష్ వారు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేసారు,





గత ప్రభుత్వం ప్రశ్న పత్రాల లీకేజీ తో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకున్న నిరుద్యోగులకు మళ్ళీ భంగపాటు తప్పలేదని, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వాల చులకల భావన సమంజసం కాదు డి ఎస్ ఓ మండల అధ్యక్షులు రవీందర్ అన్నారు,
గతం లోని గ్రూప్ 1 మెయిన్స్ ప్రశ్న పత్రాన్ని ఇపుడు యధా విధిగా ఇవ్వడం దేనికి సంకేతం అని నాయకులు ప్రశ్నించారు,
అర్హత లేని, సబ్జెక్టు తో సంబంధం లేని వారితో గ్రూప్ 1 పేపర్ ఏవాల్యుయేషన్ చేయించి టీజీపీఎస్సి స్థాయి దిగజార్చారు,
తెలంగాణ రాష్ట్ర అధికార భాష తెలుగు లో అభ్యర్థులు పరీక్ష రాయడం నేరమా, టాప్ 100 గ్రూప్ 1 ర్యాంకు లలో తెలుగు లో మీడియం అభ్యర్థులు ఎంత మంది ఉన్నారో టీజీపీఎస్సి బహిర్గతం చేయాలి
ప్రభుత్వ అత్యున్నత పదవులలో తెలుగు, మరియు ఉర్దూ మీడియం వారు ఉండకూడదని ప్రభుత్వం భావిస్తుందా? అని ప్రశ్నించారు,
చేతి వ్రాత ని బట్టి మార్కులు వేసే విధానం కరెక్ట్ కాదని తెలుగు లో విషయ పరిజ్ఞానం, విశ్లేషణత్మక సమాధానాలకు ఫలితం దక్కలేదని టి ఎస్ ఎస్ ఓ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ జాడి వెంకటేష్ నేత అన్నారు
తెలంగాణ ఉద్యమం, చరిత్ర పేపర్ ను ఆంధ్ర ప్రొఫెసర్ లతో మూల్యాంకనం చేయించారు అని అభ్యర్థులు ఆరోపణలు ఉన్నాయన్నారు
ప్రభుత్వం అప్రతిష్ట పాలు కావొద్దని మళ్ళీ గ్రూప్ 1 పేపర్ ని రి ఏవాల్యుయేషన్ చేయించాలని ఈ సందర్భంగా తుడుందెబ్బ మండల అధ్యక్షులు పెందోర్ త్రిమూర్తి కోరారు,
ప్రభుత్వాలు మారిన టీజీపీఎస్సి వైఖరి మారడం లేదని, గత ప్రభుత్వం లో 18 ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరిగాయని, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో గ్రూప్ పోస్టు అమ్ముకున్న చరిత్ర ఉందని, అప్పటి ప్రభుత్వం గ్రూప్ పోస్టులను రద్దు చేసిందని తెలంగాణ రాష్ట్రంలో టీజీపిఎస్సి ప్రక్షాళన జరగలేదని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ ద్వారా గ్రూప్ 1 పోస్టుల నియామకాలు జరపాలని టీ ఎస్ ఎస్ ఓ మండల అధ్యక్షులు రోహిత్ డిమాండ్ చేసారు,
ఈ కార్యక్రమం లో తొడసం రాజు, కనక తుకరం, కొమరం జంగులి తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా

**- మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్టె కొమ్ముల జగన్ రెడ్డి**
**- విలువలతో కూడిన జర్నలిజానికి అందరూ కృషి చేయాలి**
**- మహేశ్వరం ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక**
**- మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కట్టె కొమ్ముల జగన్ రెడ్డి**
**- ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్**





జనసముద్రం మహేశ్వరం ప్రతినిధి (మార్చి 19):
జర్నలిస్టు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో బుధవారం మహేశ్వరం మండల జర్నలిస్టులు అందరూ కలిసి మహేశ్వరం జర్నలిస్టుల మండల కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కట్టెకొమ్ముల జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహేశ్వరం సీనియర్ జర్నలిస్టులు దోమ యాదగిరి రెడ్డి ,ఒత్తుల రఘుపతి,ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి రెడ్డి ,రఘుపతి మహేశ్వరం జర్నలిస్టులు అందరికీ పలు సూచనలు చేశారు. సీనియర్ జర్నలిస్టుల సలహా తీసుకుంటూ విలువలతో కూడిన జర్నలిజానికి కృషి చేయాలని అన్నారు.
త్వరలో మహేశ్వరం ప్రెస్ క్లబ్ పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జగన్ రెడ్డి, హేమంత్ మాట్లాడుతూ మహేశ్వరం జర్నలిజం సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తమ కృషి నిరంతరం చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్ర జ్యోతి వేముల కృష్ణ, సాక్షి రాజ్ కుమార్, మన తెలంగాణ మూడావత్ కబీర్, సూర్య పాల జనార్దన్, ప్రజా తంత్ర గాజుల నర్సింహా రావు ,ప్రజా కలం తడక నర్సింహా, టి న్యూస్ శ్రీను, హెచ్ఎంటీవీ సాయి ,సామాజిక తెలంగాణబంటువెంకటేష్ , క్రైమ్ మిర్రర్ వెంకటేష్, ఐ డి టీవీ రాజేశ్వరి, మహా టీవీ పి నర్సింహా సివిఆర్ భీమ్లా నాయక్ , దిశ ప్రశాంత్,సాక్షి అబిలాష్, నగర నిజం ఒత్తుల భాస్కర్, ఆదాబ్ హైదరాబాద్ ప్రభాకర్, ఏ బి ఎన్ సంతోష్, నవ తెలంగాణ శేఖర్, ఎన్ టీవీ కేదార్ , అక్షర విజేత చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది జూపల్లి రమేష్



జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:
అశ్వారావుపేట మండలం.?3,04,965 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి.సామాజిక న్యాయం పాటిస్తూ ప్రజలకు ఆర్థిక స్థైర్యాన్నిస్తూ.ఇతర రాష్ట్రాల కు స్ఫూర్తి దాయకంగా ఉంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు. అన్నారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కెల్లా ఇది అత్యున్నతమైన బడ్జెట్ అని ఆయన అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ శాసనసభలో ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి సూచికగా ఉంటూ న భూతో న భవిష్యత్ గా ఉందనీ.ఇంత అత్యుత్తమమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం వలన బిఆర్ఎస్ పార్టీ వారికి కంటిమీద కునుకు లేకుండా పోయిందని.కాంగ్రెస్ ప్రభుత్వం సునిశిత దృష్టితో పలుమార్లు క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆలోచించి, ఈ బడ్జెట్ లో అతిముఖ్యమైన రంగాలవారికి మునుపెన్నడూ లేనివిధంగా షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి, పంచాయతీరాజ్ & గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయం, నీటిపారుదల రంగాలకు, ఎలక్ట్రిసిటీ & సాంప్రదాయ & ఇతర ఇంధనాలకు,, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి, ఆరోగ్య రంగానికి, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, రోడ్లు & భవనాల అభివృద్ధికి, పౌర సరఫరాలకు, మైనార్టీ సంక్షేమం కోసమే కాకుండా ఇంకా అనేక రంగాలకు సమృద్ధిగా తగిన నిధులు కేటాయించడం పట్ల తెలంగాణరాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారనిఆయన తెలియజేశారు.
ఈ బడ్జెట్ లో గ్రామీణ పునరుద్ధరణ, వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థను బలపరచడం, ప్రాథమిక సేవల పై సంపూర్ణ ప్రాధాన్యతనిచ్చి. విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత మరియు యువజనుల సంక్షేమానికి సంబంధించి విస్తృత కేటాయింపులు జరపడమనేది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతిబింబిస్తున్నాయి అని చెప్పవచ్చుని చకిలం అన్నారు. పర్యావరణ సంరక్షణ.చేనేత వంటి సాంప్రదాయిక రంగాలకు కూడా మద్దతు ఇవ్వడం ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే లక్ష్యం కూడా ఈ బడ్జెట్లో స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు
ఒక పక్క ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితి ఉన్నా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కేటాయింపులు జరపడం, అదే విధంగా నీటిపారుదల, విద్య, వ్యవసాయం.ఆరోగ్యం లాంటి రంగాలకు కూడా తాము చెప్పిన విధంగా బడ్జెట్ లో పూర్తిస్థాయి కేటాయింపులు జరపడం అనేది ప్రభుత్వం తమకు ఈ వర్గాల పట్ల ఉన్నటువంటి చిత్తశుద్ధిని తెలియజేస్తుంది అని ఆయన అన్నారు.మొత్తానికి ఈ బడ్జెట్ ను పరిశీలిస్తే తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి, సమతుల్య పురోగతిని ఈ బడ్జెట్ నిర్ధారిస్తుంది అని తెలిపారు ఈ ప్రణాళికల అమలు ద్వారా రాష్ట్రం అన్ని రంగాలలో మరింత ఎదగడానికి సహాయపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్. మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ. కూనా చిన్నారావు. పసుపులేటి రామస్వామి. వేల్పుల నాగమహేశ్వరరావు. కొల్లు చంద్రశేఖర్. పేరం నాగబాబు. సంజీవరావు. తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగంపై నిర్లక్ష్యం

## -బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ మార్చి 19



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి 30% నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని బిఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ అన్నారు.ఈ సందర్భంగా జక్కి నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 7.57% శాతం కేటాయించడానికి కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ సమయంలో 15% విద్యారంగానికి ఇస్తామని చెప్పి అధికారంలోకిరాగానే 7.3% శాతం,ఈ సంవత్సరం కూడా 7.57% శాతం ఇచ్చే విద్యార్థులను మరోసారి మోసం చేసింది.కాబట్టి విద్యార్థుల తరఫున పెద్ద ఎత్తున బిఆర్ఎస్వి ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాపై సవితి తల్లి ప్రేమ కనబరుస్తుందని ఎద్దేవా చేశారు.

ఇంటిగ్రేటేడ్ గురుకులం మాకెందుకు ఇవ్వరు.

యాదాద్రి భువనగిరి జిల్లాకు సర్కారు మొండి చూపిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ లలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద గురుకులాలను ప్రకటించింది. అయితే మంత్రులు ఉన్న నియోజకవర్గానికి మాత్రమే గురుకులను ప్రకటించారు.ప్రభుత్వం జిల్లాల మధ్య వివక్ష చూపిస్తున్నది.ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక విధంగా చూస్తున్నది ఎందుకు,యంగ్ ఇండియన్ ఇంటిగ్రేట్ గురుకులాల మంజూరే నిదర్శనం.ఉమ్మడి నల్గొండ జిల్లాలో మంత్రులు ఉన్నచోటనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలు పాఠశాలను మంజూరు చేశారు.మరి యాదాద్రి భువనగిరి జిల్లా ఏమీ పాపం చేసిందని ప్రభుత్వంపై మండిపడ్డారు.

సూర్యాపేటకు రెండు ఇచ్చినప్పుడు యాదాద్రి భువనగిరిజిల్లాకుఒకట్టైనఇవ్వాల్సిందేకదా,గురుకులాలు అందుబాటులోకి వస్తే ఎన్నో సదుపాయాలు కలుగుతాయి.సర్కాలు ఫలాలు యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రభుత్వం ఇవ్వదలుచుకోలేదా,యాదాద్రి భువనగిరి జిల్లాకు ఒక్కటి మంజూరు చేయలేదు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయాలి.నిరుద్యోగ భృతి.18 ఏళ్లు నిండిన ప్రతి అమ్మాయికి ఉచితంగా ఎలక్ట్రికల్ స్కూలు స్కూటీని.ప్రతి మహిళకు 2500.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 1లక్ష రూపాయలతోపాటు తులం బంగారం.గురుకులాల్లో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స గ్రే షియా.విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రివర్స్మెంట్ స్ స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి.యువ వికాస్ కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయలు.విద్య భరోసా కార్డులు.నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్.నిరుద్యోగులకు సంవత్సరానికి 2 లక్షలఉద్యోగాలు.420హామీలుఅమలు చేయాలి.

దళిత ప్రతి కుటుంబాలకు 12 లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# హాల్ టికెట్ ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేసే స్కూల్ ల గుర్తింపును రద్దు చేయాలి

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**
**- ఫీజులు కట్టకపోతే హాల్ టికెట్ ఇవ్వం - ఇది స్కూల్ లా, వ్యాపార సంస్థలా?**
**- విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ స్కూల్ లను మూసివేయాలి..**
**- ప్రైవేట్ స్కూల్ ల అక్రమాలపై ఎందుకు దృష్టి సారించడం లేదు.**
**- ప్రైవేటు స్కూల్ లపై ప్రభుత్వ విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలి..**
**- ప్రైవేట్ స్కూల్ ల ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష జరిపి నియంత్రణ విధించాలి...**

మహబూబాబాద్: జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 19




మహబూబాబాద్ జిల్లాలో విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు ఇక హద్దు మీదిపోతున్నాయని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శిబానోత్దేవేందర్ అన్నారు.

మహబూబాబాద్ జిల్లాలోని అనేక ప్రైవేటు స్కూల్ లు పరీక్షల సమయాన్ని ఆసరాగా చేసుకొని తల్లిదండ్రులపై భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఫీజులు చెల్లించకపోతే హాల్ టికెట్ ఇవ్వం అంటూ విద్యార్థులను బెదిరిస్తున్నాయి.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఒత్తిడికి గురవుతున్నారు. ఈ అసహ్యకరమైన ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తూ పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తు విద్యను వ్యాపారంగా మార్చిన స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలకు అనుమతించేందుకు భారీ మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్నాయి. ఇది నేరం మాత్రమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ ల యజమాన్యాలు తమ లాభాల కోసమే విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నాయి అని అన్నారు. ప్రైవేట్ స్కూల్ లు విద్యార్థులను ఆదాయ వనరులుగా మార్చి లక్షల రూపాయలు దండుకోవడం ఇప్పుడు పరిపాటిగా మారింది. వార్షిక ఫీజులు యూనిఫామ్, బుక్స్, ఇతర చార్జీలు పేరిట తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తున్నాయి. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు స్కూల్ యజమాన్యాలకు ఇంకా తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వారు తెలిపారు. ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇది విద్య వ్యవస్థను నిర్వర్యం చేసే దుర్మార్గ చర్య ప్రభుత్వం దీనిపై స్పందించకపోతే పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తక్షణమే విద్యార్థులకు ఇబ్బంది పెట్టకుండా విద్యార్థులు హాల్ టికెట్లు విద్యార్థులకు ఇచ్చేయాలని కోరారు. విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేసే ప్రైవేటు స్కూల్ ఏదైతే ఉంటుందో ఆ యొక్క స్కూల్ గుర్తింపుని రద్దు చేసే దిశగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, వినేష్, ప్రకాష్, కళ్యాణ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆదేశానుసారం బీసీ రాజ్యాధికార సమితి ,

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 19




మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.

కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ....

విద్య,ఉద్యోగ ,రాజకీయాల్లో 42 శాతం బీసీ రేజర్వేషన్ల పెంపు బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బిల్లు పెట్టడం ఎంత ముఖ్యమో అది చట్టంగా మారేవరకు కూడా అందరూ ఏకతాటి పైకి వచ్చి జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి , మరియు వివిధ పార్టీల సహకారంతో అది బిల్లుగా పాస్ అయ్యేవరకు బీసీ రాజ్యాధికార సమితి నిరంతరం పోరాడుతుందని తెలిపారు..

ఈ కార్యక్రమం ను ఉద్దేశించి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ...కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ ఆదేశాలనుసారం తెలంగాణ రాష్ట్రంలో కులగనన చేయడం జరిగింది, ఆ ప్రకారమేతెలంగాణ శాసనసభలో విద్యా, ఉద్యోగ ., స్థానిక సంస్థలలో రాజకీయ రిజర్వేషన్స్ 42% శాసనసభలో అన్ని పార్టీలు ఏకమై ఈ బిల్లు కు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతూ బీసీ బిల్లు ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ కు శుభాకాంక్షలు తెలుపుతున్నాము, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని, ఈ బిల్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాము,

42% ప్రకారం చట్టసభలలో కూడా బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని, కేంద్ర ప్రవేశపెట్టిన మహిళ కోట 33% బిల్లులో కూడా బీసీ మహిళా వాటా ఎంతో తేల్చాలని కోరారు

ఏది ఏమైనా మా అంతిమ లక్ష్యం బీసీ రాజ్యాధికారమే అని అన్నారు

కార్యక్రమంలో... రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుపు గంటి శ్రీధర్, జిల్లా అధికార ప్రతినిధి రామానబోయిన వీరన్న, జిల్లా ఉప అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్, నిమ్మల వేణు మాధవ్, అలువాల యాదగిరి, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు...

# ఐడిబిఐ బ్యాంక్ సిబ్బంది ఆర్ ఓ ప్లాంట్ వాటర్ ప్రింటర్ అందజేత

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 19






ఉట్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉట్నూర్ కి ఆర్ ఓ వాటర్ ప్లాంట్, ప్రింటర్ ని అందించిన ఐడిబిఐ బ్యాంక్ ఉట్నూర్ శాఖ మేనేజర్ దాసరి మహేందర్, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐడిబిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ మంచిర్యాల్ రాఘవేంద్ర రావు పాల్గొని బుధవారం అయన మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు త్రాగు నీరు కోసం ఆర్ ఓ ప్లాంట్ ను ఇచ్చామన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ జాదవ్ ,పాఠశాల సిబ్బంది కృష్ణ,నిరూప నాయక్, జాడీ రమేష్, రాములు, రాథోడ్ ఉపేంద్ర, అజ్మీర రామ్ ప్రసాద్, సునీల్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.19)
జనసముద్రం న్యూస్ భువనగిరి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3,04,965 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపెట్టిందని తెలంగాణ రైజింగ్ 2025-26 ప్రణాళిక బడ్జెట్గా ప్రతిపాధించిందని,దీని కనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు లేవని,పూర్తిగా వ్యవసాయ కార్మికులను విస్మరించిందిగా బడ్జెట్ ఉందని తెలంగాణ వ్యవసాయ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు.ఈ బడ్జెట్ను సవరించి పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ ప్రతిపాదనలు ఉండాలని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ సవరణలు చేయాలని వారు డిమాండ్ చేశారు.భూమిలేని వ్యవసాయ కార్మికులకు నిధులు పెంచాలన్నారు.గృహ నిర్మాణంకు సరినన్ని నిధులు లేవని,రాష్ట్రంలో లక్ష మంది పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని ఈ బడ్జెట్లో వారి ప్రస్థావన లేదని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పట్టణాలకు విస్తారింపచేస్తామని,సంవత్సరానికి 150 రోజుల పనిదినాలు కల్పించి రోజుకు 400ల రూపాయల వేతనం ఇస్తామన్న వాగ్ధానం అమలుకు ఇందులో కేటాయింపులు లేక పోవడం ధారణమని అన్నారు.సివిల్ సప్లయికి కేటాయింపులు చేసినప్పటికి కో- ఆపరేటివ్ ద్వారా మినీ సూపర్ మార్కెట్స్గా రేషన్ షాపులను నడిపి ప్రజా పంపిణీని బలోపేతం చేస్తామన్న హామీ ఈ బడ్జెట్ ద్వారా సాధ్యం కాదన్నారు.దీన్ని బట్టి చూస్తే పేదలను,వ్యవసాయ కార్మికులను విస్మరించేదిగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు.ఇప్పటికైన సరవణలు చేసి అధిక నిధులు కేటాయించి బడ్జెట్ ద్వారా పేదలను ఆదుకోవాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 19



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హొటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయి అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తామని అన్నారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ను మళ్లిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తిచేస్తున్నామని తెలియచేసారు. ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కుమార్, రామకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రులు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 20

కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్లో మొయిజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పీఏసీ చైర్మన్ ఆర్కెపూడి గాంధీ ఎమ్మెల్యే, ఎక్స్ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, సాదు ప్రతాపరెడ్డి, కర్కపెంటన్న, జున్ను భాష, అక్బర్, నజీర్, రహేమ్మాన్, కొమ్ము బాబు, రాజా ముదిరాజ్, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అర కొర నిధుల కేటాయింపులతో విద్యను మెరుగు పరచలేము టీ పి టీ ఎఫ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 19

మహబూబబాద్ జిల్లాలో ప్రభుత్వ బడుల వసతుల కల్పనలో జాతీయస్థాయిలోని అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ 32వ స్థానంలో ఉండగా.. నాణ్యమైన విద్య, సమర్థంగా బడుల నిర్వహణలో 27వ స్థానంలో ఉందని తెలంగాణ విద్యా కమిషన్ తెలిపితే, ఆ స్థితిని మెరుగు పరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రవేశపెట్టిన రెండో బడ్జెట్లో విద్య కు నిధుల కేటాయింపు లేదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బలాస్టి రమేష్ పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గత సంవత్సర కేటాయింపు 21,292 ఉండగా ,
ఈ సంవత్సరం 0.26 శాతం నిధుల కేటాయింపు అధికంగా ఉంది. ఇది మొత్తం బడ్జెట్ 3,04,965 కోట్లలో విద్య కు 23,108 కోట్ల రూపాయలు ( 7.57 శాతం నిధులు) ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి కి ఏ మాత్రం సరిపోవు. గత సంవత్సరం కన్నా బడ్జెట్ పరిమాణం 1816 కోట్లు మాత్రమే పెరిగినట్లు కనిపించినా,పెరిగినధరలు,ద్రవ్యోల్బణానికి సరిపోతుంది. ఉప ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి గొప్పగా చెప్పారు. కాని 18,259 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 4843 ఉన్నత పాఠశాలల గురించి ప్రస్తావన లేదు. అవి నిధుల లేమితో కునారిల్లుతాయి. 662 గురుకులాలు స్వంత భవనాలు లేవని ప్రసంగంలో ప్రస్తావించిన మంత్రి భవనాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. వెరసి బడ్జెట్లో విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత కొరవడింది

# ట్రౌమ సెంటర్ మరియు ఇవి చార్జింగ్ పాయింట్ ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.19)




జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీలో సంస్కృతి టౌన్షిప్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ట్రౌమ సెంటర్ మరియు ఇవి చార్జింగ్ పాయింట్ ని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణం: మద్దికల్ ఎస్సీ కాలనీ ప్రజల కష్టాలు దూరం




జనసముద్రం న్యూస్ మార్చి 19

భీమారం మండలంలోని మద్దికల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు లేక ప్రజలు వర్షాకాలంలో అనేక ఇబ్బందులు గురవుతున్నారని మద్దికల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతం సృజన్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నిధులు మంజూరు చేసినందుకు వారికి ఎస్సీ వార్డు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు సిసి రోడ్డు ఏర్పాటు చేయడంతో ప్రజల కష్టాలు దూరమైనట్టు కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతం సృజన్ తెలిపారు